లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం

- భావార్థముతో -



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రమ్

దేవ్యువాచ:

01. దేవ దేవ! మహాదేవ! త్రికాలజ్ఞ! మహేశ్వర!।
కరుణాకర! దేవేశ ! భక్తానుగ్రహకారక!।
అష్టోత్తరశతం లక్ష్మ్యాః శ్రోతుమిచ్ఛామి తత్త్వతః॥

ఈశ్వర ఉవాచ:

02. దేవీ! సాధు! మహాభాగే మహాభాగ్య ప్రదాయకమ్!।
సర్వైశ్వర్యకరం పుణ్యం సర్వపాప ప్రణాశనమ్॥

03. సర్వదారిద్ర్య శమనం శ్రవణాద్ భుక్తిముక్తిదమ్।
రాజవశ్యకరం దివ్యం గుహ్యాద్ గుహ్యతరం పరమ్॥

04. దుర్లభం సర్వదేవానాం చతుష్షష్టి కళాస్పదమ్।
పద్మాదీనాం వరాంతానాం నిధీనాం నిత్యదాయకమ్॥

05. సమస్తదేవ సంసేవ్యం అణిమాద్యష్ట సిద్ధిదమ్।
కిమత్ర బహునోక్తేన దేవీ ప్రత్యక్షదాయకమ్॥

06. తవ ప్రీత్యాఽద్య వక్ష్యామి సమాహితమనాః శృణు।
అష్టోత్తర శతస్యాస్య మహాలక్ష్మీస్తు దేవతా॥

07. క్లీం బీజ పద మిత్యుక్తం శక్తిస్తు భువనేశ్వరీ।
అంగన్యాసః కరన్యాసః స ఇత్యాది ప్రకీర్తితః॥

ధ్యానమ్:

01. వందే పద్మకరాం ప్రసన్నవదనాం సౌభాగ్యదాం భాగ్యదామ్।
హస్తాభ్యాం అభయప్రదాం మణిగణైః నానావిధైః భూషితామ్॥

02. భక్తాభీష్ట ఫలప్రదాం హరిహర బ్రహ్మాదిభిః స్సేవితామ్।
పార్శ్వే పంకజ శంఖ పద్మనిధిభిర్యుక్తాం సదా శక్తిభిః॥

03. సరసిజనయనే! సరోజహస్తే!
ధవళతరాంశుకగంధమాల్యశోభే!!।
భగవతి! హరివల్లభే! మనోజ్ఞే! త్రిభువనభూతికరి
ప్రసీద మహ్యమ్॥

01. ప్రకృతిం వికృతిం విద్యాం సర్వభూత హిత ప్రదామ్।
శ్రద్ధాం విభూతిం సురభిం నమామి పరమాత్మికామ్॥

త్రిగుణాత్మకమైన ప్రకృతి స్వరూపిణి, మార్పుచెందిన రూపంలో ఉన్న దేవి, విద్యా స్వరూపిణి, సమస్త జీవులకు శుభాన్ని చేకూర్చే తల్లి, శ్రద్ధా స్వరూపిణి, మోక్ష సంపదను ప్రసాదించు దేవి, సమస్త శుభాలను చేకూర్చే కామధేను స్వరూపిణి పరమాత్మ స్వరూపిణికి నమస్సులు.

02. వాచం పద్మాలయాం పద్మాం శుచిం స్వాహాం
స్వధాం సుధామ్।
ధన్యాం హిరణ్మయీం లక్ష్మీం నిత్యపుష్టాం విభావరీమ్॥

వాక్ స్వరూపిణి, పద్మంలో వసించు దేవి, పద్మమును బోలిన స్వరూపంతో ప్రకాశించు తల్లి, పరిశుద్ధ స్వరూపిణి, స్వాహా దేవి స్వరూపిణి, స్వధా దేవి స్వరూపిణి, అమృత స్వరూపిణి, ధన్యురాలు, బంగారం వంటి స్వరూపం గల తల్లి, సర్వ లోకాలకు శుభాన్ని చేకూర్చు మహాలక్ష్మి స్వరూపిణి, సదా పరిపూర్ణమై విరాజిల్లు దేవి, రాత్రి స్వరూపిణి యగు లక్ష్మీ దేవికి నమస్సులు.

03. అదితిం చ దితిం దీప్తాం వసుధాం వసుధారిణీమ్।
నమామి కమలాం కాన్తాం కామాక్షీం క్రోధసమ్భవామ్॥
(నమామికమలాం కాంతాం క్షమాం క్షీరోదసంభవామ్॥)

సమస్త సృష్టికి కారకురాలైన ఆద్యాశక్తి స్వరూపిణి, ప్రళయంలో జగత్తునంతా తనలో లయం చేసుకొను నిశ్చల చైతన్య స్వరూపిణి, సర్వలోకాలను దీప్తిమంతం చేయు జగన్మాత, అష్టవసువులకు ఆధారమైన శ్రీమహాలక్ష్మి, గొప్ప సంపదలను కలిగి ఉన్న తల్లి, వికసించిన తామర వంటి స్వరూపం గల దేవి, అశుభాలను పోగొట్టు సర్వమంగళ స్వరూపిణి, క్షమాస్వరూపిణి, క్షీరసాగరము నుండి ఉద్భవించిన తల్లికి నమస్సులు.

04. అనుగ్రహ(పరాం)ప్రదాం బుద్ధిం అనఘాం హరివల్లభామ్।
అశోకాం అమృతాం దీప్తాం లోకశోక వినాశినీమ్॥

అనుగ్రహమే తన స్వరూపంగా గల దేవి, సంవృద్ధి స్వరూపిణి, పాప రహితురాలైన తల్లి, నారాయణునికి ప్రీతిపాత్రురాలైన దేవి, శోక రహితురాలైన మహాలక్ష్మి, నాశనం అనేది లేని పరమానందమే స్వరూపంగా గల తల్లి, ప్రకాశ స్వరూపిణి, లోకముల శోకాన్ని వినాశనం చేయు జగన్మాతకి నమస్సులు.

05. నమామి ధర్మనిలయాం కరుణాం లోకమాతరమ్।
పద్మప్రియాం పద్మహస్తాం పద్మాక్షీం పద్మసుందరీమ్॥

ధర్మమునందు నిలిచి ఉండు దేవి, దయార్ద్ర హృదయం గల తల్లి, సమస్త లోకాలకు జనని అయిన దేవి, పద్మములందు ప్రీతి గల తల్లి, పద్మమును చేతిలో ధరించిన జగన్మాత, పద్మముల వంటి చక్కని నేత్రాలుగల తల్లి, మోక్షార్థులందరిచేత ఆరాధింపబడు జ్ఞానస్వరూపిణికి నమస్సులు.

06. పద్మోద్భవాం పద్మముఖీం పద్మనాభప్రియాం రమామ్।
పద్మమాలాధరాం దేవీం పద్మినీం పద్మగంధినీమ్॥

పద్మం నుండి ఉద్భవించిన దేవి, పద్మం వంటి సుందరమైన ముఖం కలిగిన దేవి, నాభియందు పద్మము కల్గివున్న మహావిష్ణువుకు ప్రీతిపాత్రురాలు, జగత్తు అనే క్రీడను సలిపే జగన్మాత, పద్మముల మాలను మెడలో ధరించిన దేవి, ఇహపర లోకాలకు దేవి, పద్మమును ధరించిన తల్లి, పద్మములోని సువాసనను బోలిన దివ్య పరిమళం కలిగిన తల్లికి నమస్సులు.

07. పుణ్యగంధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభామ్।
నమామి చంద్రవదనాం చంద్రాం చంద్రసహోదరీమ్॥

భక్తులకు సకల శుభాలు కలగాలని అభిలషించు పుణ్య స్వరూపిణి, సదా అత్యంత ప్రసన్నయై ఉండు జగన్మాత, తన భక్తులను నారాయణుని కృపకు అభిముఖులనుగా చేయు తల్లి, గొప్ప కాంతిగల తల్లి, చంద్రుని వంటి చక్కని వదనం గల దేవి, చంద్ర స్వరూపిణి, చంద్రునికి సహోదరియైన దేవికి నమస్సులు.

08. చతుర్భుజాం చంద్రరూపాం ఇందిరాం ఇందుశీతలామ్।
ఆహ్లాద జననీం పుష్టిం శివాం శివకరీం సతీమ్॥

నాలుగు భుజాలుగల దేవి, చంద్రుని రూపంలో విరాజిల్లుతున్న తల్లి, పరమైశ్వర్యం కలిగిన లక్ష్మీదేవి, తనను ఆశ్రయించిన భక్తులందరికీ చల్లని అనుగ్రహంతో సుఖ-

జ్ఞానాలను ప్రసాదించే లక్ష్మీదేవి, భక్తులకు ఆహ్లాదాన్ని పుట్టించేది, జగత్తుకు పుష్టిని కలిగించు జగన్మాత, సర్వ శుభప్రద స్వరూపిణి, తన భక్తులను శుభప్రదమైన మార్గంలో నడిపించు తల్లి, దర్శనమాత్రం చేత పాపాలను తొలగించు చల్లని తల్లికి నమస్సులు.

09. విమలాం విశ్వజననీం తుష్టిం దారిద్ర్యనాశినీమ్।
ప్రీతి పుష్కరిణీం శాంతాం శుక్లమాల్యాంబరాం శ్రియమ్॥

కల్మష రహితురాలైన దేవి, సమస్త విశ్వానికి జనని, సర్వులకు జ్ఞానపుష్టిని కలిగించు తల్లి, దారిద్ర్యాలను దూరం చేయు తల్లి, ముముక్షువుల జ్ఞానదాహాన్ని తీర్చి, వారికి ప్రీతిని చేకూర్చు జగన్మాత, శాంత స్వరూపిణి, తెల్లని పూలమాలలను తెల్లని వస్త్రములను ధరించి ప్రకాశించు దేవి, సకల సంపదల స్వరూపిణికి నమస్సులు.

10. భాస్కరీం బిల్వనిలయాం వరారోహాం యశస్వినీమ్।
వసుంధరాం ఉదారాంగాం హరిణీం హేమమాలినీమ్॥

సూర్యుని వంటి తేజస్సు గల తల్లి, బిల్వ వృక్షమునందు వసించు తల్లి, శ్రీమన్నారాయణుడు వసించు వైకుంఠమును తన స్వరూపంగా గల తల్లి, గొప్ప కీర్తి గల జగన్మాత, భూదేవి స్వరూపిణి, అత్యంత ఔదార్యం గల రూపంతో వెలుగొందు జగన్మాత, భగవద్భక్తిని వృద్ధి చేయు తల్లి, బంగారు మాలలు ధరించిన తల్లికి నమస్సులు.

11. ధనధాన్యకరీం సిద్ధిం స్త్రైణసౌమ్యాం శుభప్రదామ్।
నృపవేశ్మగతా నందాం వరలక్ష్మీం వసుప్రదామ్॥

భక్తులకు ధన ధాన్యాది సంపదలను అనుగ్రహించు దేవి, జీవుల సాధనలను సఫలీకృతం చేయు తల్లి, సౌమ్యత్వం గల తల్లి, ముక్తిని ప్రధానం చేయు జగన్మాత, నారాయణుని గృహమునందు ఆనందంలో ఓలలాడు దేవి, వరాలను ప్రసాదించు లక్ష్మి, నిరతిశయానంద రూపమైన మోక్షాన్ని ప్రసాదించే జగన్మాతకి నమస్సులు.

12. శుభాం హిరణ్య ప్రాకారాం సముద్ర తనయాం జయామ్।
నమామి మంగళాం దేవీం విష్ణువక్ష స్థల స్థితామ్॥

శుభ స్వరూపిణి, స్వర్ణ ప్రాకారాలు గల తల్లి, క్షీరసాగరుని కుమార్తె, సదా విజయాన్ని సాధించు తల్లి, సర్వ శుభాలకు అధినేత్రి, శ్రీమహావిష్ణువు యొక్క వక్షస్థలమందు ఆసీనురాలై ఉండు తల్లికి నమస్సులు.

13. విష్ణుపత్నీం ప్రసన్నాక్షీం నారాయణ సమాశ్రితామ్।
దారిద్ర్య ధ్వంసినీం దేవీం సర్వోపద్రవ వారిణీమ్॥

నారాయణుని పత్ని, ప్రసన్నమైన నయనాలు గల తల్లి, సర్వ వేళలా నారాయణుని ఆశ్రయించి ఉండు శక్తి స్వరూపిణి, దారిద్ర్యాన్ని ధ్వంసం చేయు తల్లి, సర్వ శక్తులకు మూలాధారమైన తల్లి, జీవులకు కలుగు సర్వ ఉపద్రవాలను నివారించు జగన్మాతకి నమస్సులు.

14. నవదుర్గాం మహాకాళీం బ్రహ్మవిష్ణు శివాత్మికామ్।
త్రికాలజ్ఞాన సంపన్నాం నమామి భువనేశ్వరీమ్॥

శక్తి అవతారాలైన నవ దుర్గల స్వరూపిణి, మహాకాళీ స్వరూపిణి, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆవిర్భావానికి కారకురాలైన ఆద్యాశక్తి స్వరూపిణి, భూత, భవిష్యత్, వర్తమానాల జ్ఞానం కలిగిన తల్లి, సర్వలోకాలకు అధీశ్వరి అయిన లక్ష్మీదేవికి నమస్సులు.

15. లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురామ్।
శ్రీమన్మంద కటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం
వందే ముకుందప్రియామ్॥

16. మాతర్నమామి! కమలే! కమలాయతాక్షి!
శ్రీవిష్ణుహృత్ కమలవాసిని! విశ్వమాతః!
క్షీరోదజే కమల కోమల గర్భగౌరి!
లక్ష్మీ! ప్రసీద సతతం నమతాం శరణ్యే॥

ఫలశ్రుతిః

17. త్రికాలం యో జపేద్విద్వాన్ షణ్మాసం విజితేంద్రియః।
దారిద్ర్య ధ్వంసనం కృత్వా సర్వమాప్నో తి యత్నతః॥

18. దేవీనామ సహస్రేషు పుణ్యమష్టోత్తరం శతమ్।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః॥

19. భృగువారే శతం ధీమాన్ పఠేద్వత్సరమాత్రకమ్।
అష్టైశ్వర్య మవాప్నోతి కుబేర ఇవ భూతలే॥

20. దారిద్ర్య మోచనం నామ స్తోత్ర మంబాపరం శతమ్।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః॥
భుక్త్వా తు విపులాన్ భోగాన్ అంతే సాయుజ్య మాప్నుయాత్।

21. ప్రాతఃకాలే పఠే న్నిత్యం సర్వ దుఃఖోపశాంతయే॥
పఠంస్తు చింతయేద్ దేవీం సర్వాభరణ భూషితామ్।

ఇతి శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం సంపూర్ణమ్॥

– – –



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)